www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily | శుక్రవారం 13,ఆగస్టు, 2026





2వ పేజీలో...

### ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ

# క్షేత్రస్థాయి పరిశీలన

**-విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు**

భద్రాద్రి న్యూస్ ములుగు : ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి శ్రీరేవంత్ రెడ్డి ఈ నెల 16వ తేదీన పర్యటించనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా ఏర్పాట్లను టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ములుగు డివిజన్ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ ములుగుతో పాటు, గట్టమ్మ సబ్‌స్టేషన్ ను సీఎండీ పరిశీలించి, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన విద్యుత్ ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

## టీకాల విషయంలో నిర్లక్ష్యానికి తావులేదు"..
## క్షేత్రస్థాయిలోకి దిగిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

**నూగూరు సబ్‌సెంటర్‌లో టీకాల కార్యక్రమం పర్యవేక్షణ.. తిప్పాపురం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల సమీక్ష.. గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా టీకాలు తీసుకోవాలని సూచన**



2లో

**వెంకటాపురం, ఆగస్టు 12: భద్రాద్రి న్యూస్**

జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఎదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బుధవారం జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోరం క్రాంతి కుమార్ క్షేత్రస్థాయిలో పర్యటించి టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నూగూరు సబ్‌సెంటర్‌లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఆయన, గర్భిణులు, బాలింతలకు టీకాలు అందిస్తున్న విధానాన్ని పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను
## ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి, (భద్రాద్రి న్యూస్): నేరాల పరిశోధన, నిందితుల గుర్తింపును వేగవంతం చేయడానికి క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్స్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.

బుధవారం ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా చేరుకున్న పోలీస్ కమిషనర్ బాధిత ఫిర్యాదుదారులతో మాట్లాడారు. అనంతరం స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు,. సీసీ టిఎన్ఎస్ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు.



3లో

భద్రాద్రి న్యూస్

శుక్రవారం 13,ఆగస్టు, 2026

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ క్షేత్రస్థాయి పరిశీలన

**మొదటి పేజీ తరువాయి**

ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎండీ ఆదేశించారు. విద్యుత్ లైన్లు, సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ పరికరాలను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి, ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే స్పందించేలా సిబ్బంది, వాహనాలు, అవసరమైన విద్యుత్ సామగ్రిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

ప్రత్యేకంగా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ పరిసరాల్లో జరుగుతున్న విద్యుత్ ఏర్పాట్లను పరిశీలించిన సీఎండీ, ముఖ్యమంత్రి కార్యక్రమాలు జరిగే ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గట్టమ్మ సబ్‌స్టేషన్‌లో కూడా విద్యుత్ సరఫరా ను పరిశీలించి, ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, "గౌరవ ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని ములుగు జిల్లాలో విద్యుత్ సరఫరాకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పటిష్ఠంగా పూర్తి చేయాలి. కార్యక్రమం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి, ఎలాంటి విద్యుత్ అంతరాయం తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ములుగు దీ. బిక్షపతి, డి.ఈ ములుగు కన్నా రాజు, డి.ఈ వీ=ు సదానందం, ఈ ఈ సివిల్ వెంకట్ రాం, ఏడీఈ ములుగు చీ. వేణుగోపాల్ పాటు ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్టెమ్‌స్పార్క్‌రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఈవీఎం లతో "లీడర్ లాంఛ్-2026 "ఎన్నికలు

**–అడిషనల్ డి.సి.పి.రామానుజం ఖమ్మం గారిచే ఘనంగా ప్రారంభించబడిన స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ మాక్ ఎన్నికలు**

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 12( భద్రాద్రి న్యూస్):–**



స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించుటకు నిర్వహించిన మాక్ ఎన్నికలు "లీడర్ లాంఛ్-2026" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి.రామానుజం అడిషనల్ డి.సి.పి ఖమ్మం గారు విచ్చేసి స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థి ఎన్నికలను ఘనంగా ప్రారంభించారు. పోలింగ్ ప్రక్రియను పరిశీలించి మాక్ ఎన్నికల నిర్వహణ అధికారులను మరియు యాజమాన్యాన్ని అభినందించడం జరిగినది. ' ' లీ డ ం లాంఛ్-2026" విద్యార్థి ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి.రామానుజం అడిషనల్ డి.సి.పి ఖమ్మం మాట్లాడుతూ రెజొనెన్స్ స్కూల్‌ను శ్రీనగర్‌లో స్థాపించి నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటు పడుతూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. భారత్‌దేశ భవిష్యత్తు మరియు ఆస్తి విద్యార్థులు మరియు యువత అని ఈ దేశానికి మంచి నాయకత్వాన్ని అందించే శక్తి విద్యార్థులకు ఉందని ఆకాంక్షించారు. భారతదేశ ఎన్నికల విధానం పట్ల అవగాహన కల్పిస్తూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంత విలువైనదో తెలియజేస్తూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకొనుటకు మాక్ ఎన్నికలు నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్త పరుస్తూ కొండా శ్రీధర్ రావు విద్యార్థుల పట్ల చూపిస్తున్న ముందు చూపును అభినందిస్తూ విద్యార్థులు ఉన్నత పౌరులుగా భావిభారత నిర్మాతలుగా ఎదుగుతారని కాంక్షిస్తూ పోటిలో ఉన్న విద్యార్థి నాయకులకు అభినందనలు, ఆశీస్సులు తెలియజేస్తూ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థి మాక్ ఎన్నికలలో విద్యార్థులకు ఈ.వి.యం లతో ఎన్నికలు నిర్వహించడాన్ని అభినందించారు.

డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని, విద్యార్థులకు భారతదేశ ఎన్నికల విధానాలను పరిచయం చేస్తూ వారిలో ఎన్నికల పట్ల అవగాహనను, ప్రత్యక్ష అనుభూతిని కలిగిస్తూ ప్రజాస్వామిక విలువలను నాయకత్వ లక్షణాలను మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందింపజేస్తూ భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది సమసమాజాన్ని నిర్మించటమే ధ్యేయంగా కృషిచేస్తున్నామని తెలియజేశారు. ఎన్నికలలో విద్యార్థి నాయకులుగా పోటీలో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు అందరితో కలిసిపోవడం, ఎదుటి వారిని నిశితంగా పరిశీలించడం, జవాబుదారితనం, క్రమశిక్షణ వంటి లక్షణాలు అలవర్చుకొని గొప్ప నాయకులుగా ఎదగాలని సూచిస్తూ విద్యార్థి నాయకులుగా పోటీ చేసినవారందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. విద్యార్థి మాక్ ఎన్నికలలో స్కూల్ విద్యార్థి నాయకులుగా ఎస్.పి.యల్., డి.యస్.పి.యల్. క్లాసు వారిగా సి.పి.యల్. విద్యార్థులు ఎన్నిక కావడం జరిగినది. స్కూల్ విద్యార్థులు విద్యార్థి మాక్ ఎన్నికల గురించి మాట్లాడుతూ ఈ మాక్ ఎన్నికల ప్రక్రియ జాతీయ ఎన్నికల విధానాన్ని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడిందని మాలో ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా చేసినందుకు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు , ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీకాల విషయంలో నిర్లక్ష్యానికి తావులేదు".. క్షేత్రస్థాయిలోకి దిగిన డిప్యూటీ డీఎంహెచ్‌వో



**మొదటి పేజీ తరువాయి**

అనంతరం తిప్పాపురం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోరం క్రాంతి కుమార్ మాట్లాడుతూ, ప్రతి గర్భిణి, బాలింత ప్రభుత్వం నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులను అంటువ్యాధుల నుంచి రక్షించడంలో టీకాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. జ్వరం, జలుబు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించి చికిత్స పొందాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ కోటిరెడ్డి, ఏఎన్ఎంలు స్వరూప, సరస్వతి, వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్లు రాఘవులు, మోహన్ కృష్ణ, రాజేష్‌తో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# తేగడ హైస్కూల్‌లో అసంపూర్తి భవనం.. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా?





**రూ.16 లక్షల ప్రజాధనం వృథా.. ఐదేళ్లుగా నిలిచిపోయిన అదనపు తరగతి గదుల నిర్మాణం.. అధికారుల నిర్లక్ష్యంపై యువత, విద్యార్థుల ఆగ్రహం**

**చర్ల, ఆగస్టు 12 (భద్రాద్రి న్యూస్):**

చర్ల మండలంలోని తేగడ ప్రభుత్వ హైస్కూల్‌లో అదనపు తరగతి గదుల నిర్మాణం ఐదేళ్లుగా అసంపూర్తిగా ఉండిపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. తరగతి గదుల కొరతతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులతో కలిసి స్థానిక యువత బుధవారం అసంపూర్తిగా నిలిచిన భవనం వద్ద ఆందోళన నిర్వహించింది. వెంటనే నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. గ్రామస్తుల వివరాల ప్రకారం 2020--21 ఆర్థిక సంవత్సరంలో 15వ ఆర్థిక సంఘం (ఖీఖీజ) నిధుల నుంచి రూ.16 లక్షలు మంజూరు చేసి అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని ప్రారంభించారు. అయితే నిర్మాణ స్థలంపై విద్యుత్ హైటెన్షన్ లైన్ ఉండటంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. నిర్మాణానికి ముందు స్థలాన్ని సమగ్రంగా పరిశీలించకుండా పనులు ప్రారంభించడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేశారు. పాఠశాల ఆవరణలో ప్రత్యామ్నాయంగా నిర్మాణం చేపట్టేందుకు తగినంత స్థలం ఉన్నప్పటికీ, అధికారులు సరైన ప్రణాళిక రూపొందించకపోవడం వల్ల ప్రజాధనం వృథా అవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు విద్యార్థులు మాత్రం తగిన తరగతి గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని, దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యువ నాయకుడు పెద్దిరెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదు. వెంటనే నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలి" అని అన్నారు. యువ న్యాయవాది పరిటాల సంతోష్ మాట్లాడుతూ, "ప్రభుత్వ నిధులతో ప్రారంభించిన భవనం ఎందుకు అసంపూర్తిగా నిలిచిపోయిందో సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజాధనం వృథా చేసిన వారిని వదిలిపెట్టకూడదు" అని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థులు, శ్రీను, రాజు, పెద్దిరెడ్డి నిరంజన్ నవీన్, పరిటాల సంతోష్, మద్ది లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి...




**మణుగూరు, ఆగస్టు 12**
తెలంగాణ మిషన్ భగీరథ వర్కర్స్‌కు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు రథం గుట్ట వద్ద చేపట్టిన దీక్ష శిబిరం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా దీక్ష శిబిరాన్ని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి సందర్శించి మిషన్ భగీరథ కార్మికులకు సంఘీభావం తెలిపారు. నెలల తరబడి జీతాలు అందకపోవడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటిని అందించే మిషన్ భగీరథ సేవల్లో కీలకంగా పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కర్నే రవి డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను తక్షణమే విడుదల చేసి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే వారి తరఫున మరింతగా పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.

# ఆశా కార్యకర్తపై దాడి చేసి గాయపరిచిన ఇంటి యజమాని



**భద్రాద్రి న్యూస్ దుమ్ము గూడెం**
దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కోయ నర్సాపురం గ్రామానికి చెందిన ముర్రం మధులత విధుల్లో భాగంగా, ఇంటింటి సమగ్ర సర్వే కార్యక్రమంలో లార్వా ను తొలగించడం, మరియు, అవగాహన పరచడం, వంటి కార్యక్రమం చేస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన,ఓ ఇంటి మహిళా యజమాని ఆశావర్కర్ పై దుర్భసలాడుతూ, తనపై కర్రతో దాడి చేసి గాయపరిచింది, ఈ ఘటనలో ఆశావర్కర్ కుడి మోచేతి జాయింట్ విరగడం జరిగింది.. ఈ ఘటనపై ఆశ వర్క్ యూనియన్ ఆధ్వర్యంలో సదరు ఆశావర్కర్ పై దాడిచేసి గాయపరిచిన మహిళ పై లిఖిత పూర్వకంగా పిర్యాదు ను జిల్లా వైద్య అధికారికి అందచేశారు , సదరు మహిళా పై , క్రిమినల్ కేసులు పెట్టాలని ఎవరైనా ఆశ కార్యకర్తల పై దాడి చేస్తే, కఠిన చర్యలు తీసుకోవాలని, వైద్య సిబ్బంది పట్ల రక్షణ చట్టాలు అమలు చేయాలని , ఆశ కార్యకర్త లు కోరుతున్నారు..

# విద్యార్థుల చదువుకు చేయూత

**కార్పొరేట్ కాలేజీలకు దీటుగా.. ప్రభుత్వ కళాశాలలు**
**ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ**
**నాణ్యమైన విద్యకు పెద్దపీట**
**ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన వసతులు**
**భద్రాద్రి న్యూస్,ఆగస్టు 12**

**వెంకటాపురం:** ములుగు జిల్లా, వెంకటాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పిస్తూ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు తెలిపారు. కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలను అందజేశారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, క్రీడా సామగ్రి తదితర సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధనను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించి అందుబాటులో ఉన్న విద్యా సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ కళాశాలలు చక్కటి వేదికగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు కుదిమళ్ల శ్యామ్, మాధవి చక్రపాణి, పోనాడు వెంకటరామకృష్ణ, సరగి సోమునాథ్, ఆకుల సంధ్య, సుమన్, బోధనేతర సిబ్బంది కుమార్, సుభాషిణి పాల్గొన్నారు.



# భజన బృందానికి సన్మానం



**చంద్రుగొండ భద్రాద్రి న్యూస్:**
వారం రోజుల క్రితం భద్రాచలంలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల భజన పోటీలలో పోకలగూడెం భజన భక్త బృందం రెండవ బహుమతి కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా మంగళవారం పోకల గూడెం గుడి ఆవరణంలో ఆలయ చైర్మన్ మేడిపోయిన లక్ష్మణ్ వారిని సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లోనే పోకలగూడెం భజన బృందం రెండో స్థానం కైవసం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో ఇంకా మంచి స్థాయికి ఎదిగి మరెన్నో విజయాలు లభించి గ్రామ పేరు, ప్రతిష్టను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భజన బృందం సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

# పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

**యూఎస్పీసీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**




**చంద్రుగొండ, ఆగస్టు 12 భద్రాద్రి న్యూస్):**
ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యూఎస్పీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండో దశ పోరాటంలో భాగంగా బుధవారం చంద్రుగొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రికి సంబంధించిన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు అనేకం పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వెంటనే పీఆర్సీని ప్రకటించి అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న కరవుభత్యం బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి, సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరారు. అదేవిధంగా టీజీఎల్ఐ, జీపీఎఫ్ తదితర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల ఇతర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించి, సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎన్. కిరణ్‌కుమార్, అధ్యక్షులు ఏ. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎం. శరత్‌బాబు, బి. బిచ్చు, జి. హనుమ, టి. శ్రీరాములు, ఎన్. కౌశల్య, బి. అనిత, ఈ. శ్రీనివాసరావు, ఎల్. నరేష్, జి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్




**మొదటి పేజీ తరువాయి**
ఈ సందర్భంగా క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టమ్స్ లో వస్తున్న అధునాతన పద్ధతులను అందిపుచ్చుకోవాలాని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్లలో డేటా నమోదు, దర్యాప్తు ప్రక్రియలో పారదర్శకత, సాంకేతికతను మెరుగుపరచడంలో ఈ వ్యవస్థ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. జిల్లాలో వివిధ రకాల నేరాలకు పాల్పడుతున్న వారిని కనిపెట్టేందుకు ఈ ప్రాజెక్టులో నూతన పద్ధతులు ప్రవేశపెడుతున్నారని , వాటిపై పరిణితి సాధించాలని సూచించారు. ఉన్నతాధికారులు ప్రాజెక్టును సమర్థవంతంగా ఉపయోగించాలని..... తద్వారా క్రింది స్థాయి సిబ్బంది మరింత మెరుగ్గా వినియోగించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రాజెక్టులో భాగంగా ఈ-సమన్స్, ఈ-సాక్ష్యా వంటి వాటిని విస్తృతంగా ఉపయోగించాలని వివరించారు. రౌడీ షీటర్ల ను కౌన్సిలింగ్ చేయాలని, అదేవిదంగా నిఘా పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి పాల్గొన్నారు.

# ఉద్యమ జెండా వాలింది.. ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత కొప్పుల తిరుపతి మాదిగ ఇకలేరు!

**అనారోగ్యంతో ఉద్యమ యోధుడి అకాల మరణం..**
**కన్నీరుమున్నీరైన ఉద్యమ శ్రేణులు.. తీరని లోటని నివాళులు**

చర్ల, ఆగస్టు 12: భద్రాద్రి న్యూస్



చర్ల మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకుడు కొప్పుల తిరుపతి మాదిగ బుధవారం తెల్లవారుజామున 5.30 గంటలకు అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే ఎమ్మార్పీఎస్ నాయకులు, ఉద్యమ కార్యకర్తలు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. దశాబ్దాలుగా మాదిగల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన ఉద్యమ యోధుడు ఇకలేరన్న వార్తతో చర్ల మండలం విషాదంలో మునిగిపోయింది.

ఉద్యమానికి జీవితాన్నే అంకితం చేసిన కొప్పుల తిరుపతి మాదిగ పార్థివదేహానికి ఆయన స్వగ్రామంలో ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, ఉద్యమ సహచరులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలు సమర్పించి చివరి వీడ్కోలు పలికారు. అంతిమయాత్ర భావోద్వేగ వాతావరణంలో సాగగా, పలువురు కార్యకర్తలు కన్నీటి పర్యంతమయ్యారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన ధీశాలి నాయకుడిని ఉద్యమం కోల్పోయింది. కొప్పుల తిరుపతి మాదిగ మరణం ఎమ్మార్పీఎస్‌కు తీరని లోటు. ఆయన ఆశయాలే మాకు మార్గదర్శకం" అని నివాళు లర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రతి పరిస్థితిలోనూ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కన్నీటి వీడ్కోలు నడుమ అంత్యక్రియలు నిర్వహించగా, ఉద్యమ సహచరులు భారమైన హృదయాలతో తమ ప్రియ నాయకుడికి తుది వీడ్కోలు పలికారు.

# తల్లి బిడ్డల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

**డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో టీకాల కార్యక్రమం**
**గర్భిణీలు, బాలింతలు సకాలంలో టీకాలు వేయించుకోవాలి**
**వెంకటాపురం నూగూరు, భద్రాద్రి న్యూస్:**

ములుగు జిల్లా ఉప వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో వెంకటాపురం మండలం నూగూరు సబ్‌సెంటర్‌లో బుధవారం జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు టీకాలు వేశారు.

టీకాల ప్రాధాన్యతపై ఫార్మసిస్టులు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం తిప్పాపురంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ క్రాంతికుమార్ సందర్శించారు.



గర్భిణీలు, బాలింతలు సకాలంలో టీకాలు వేయించుకోవాలని, పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జ్వరం, జలుబు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.

కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సరస్వతి, వెంకటాపురం హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలి

**నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి పరిసరాలను ఆకర్షణీయంగా సుందరీకరించాలి.**
**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**
**భద్రాద్రి న్యూస్ ములుగు**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 16వ తేదీన ములుగు జిల్లా పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లను నిర్దేశిత గడువులోగా వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు పరిసరాలను ఆకర్షణీయంగా సుందరీకరించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని హెలిప్యాడ్‌ను, గట్టమ్మ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్ నిర్మాణం పనులను పరిశీలించి, గట్టమ్మ దేవాలయాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ హెలిప్యాడ్ వద్ద చేపడుతున్న బారికేడింగ్, వీవీఐపీ వేచి ఉండే టెంట్, భద్రతా ఏర్పాట్లతో పాటు పైలాన్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పైలాన్ నిర్మాణంతో పాటు ఇతర పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆకర్షణీయంగా సుందరీకరించాలని ఆదేశించారు. గట్టమ్మ దేవాలయ పరిసరాల పరిశుభ్రత, సుందరీకరణ, వాహనాల పార్కింగ్ స్థలాలు, భద్రత తదితర అంశాలను సమీక్షించి, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.దఅనంతరం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని పరిశీలించారు. కలెక్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న పైలాన్ పనుల పురోగతిని పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం, స్టేట్ బోర్డ్ ఛాంబర్, జిల్లా కలెక్టర్ ఛాంబర్ తో పాటు వివిధ కార్యాలయ గదులను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నాటికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, కార్యాలయాలు, పరిసరాలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జి, ఆర్డీవో కృష్ణవేణి, మునిసిపల్ కమిషనర్ సంపత్ కుమార్, డీఎస్పీ రవీందర్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ములుగు తహసీల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చర్లకు డిగ్రీ కళాశాల ఎప్పుడు?

**ఉన్నత విద్య కోసం వలసలు.. ఏజెన్సీ విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళన**
**కలెక్టర్ అంకిత్‌కు పీవైఎల్, పీడీఎస్‌యూ వినతిపత్రం.. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్న హామీ**



**చర్ల, ఆగస్టు 12: భద్రాద్రి న్యూస్**

ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలంలో వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నాయకులు జిల్లా కలెక్టర్ అంకిత్‌కు వినతిపత్రం సమర్పించారు. మండల పర్యటనకు వచ్చిన కలెక్టర్‌ను కలిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను వివరించారు.

ఈ సందర్భంగా పీవైఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ, చర్ల మండలంలో ఇప్పటికీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ చదవాలంటే భద్రాచలం, కొత్తగూడెం, ఖమ్మం వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేస్తున్నారని తెలిపారు.

ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చర్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు మంత్రులు, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక చొరవ తీసుకుని చర్ల మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.

ఇంటర్మీడియట్ పూర్తిచేసిన ప్రతి విద్యార్థికి స్వగ్రామానికి సమీపంలోనే ఉన్నత విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ అంకిత్, సమస్యను పరిశీలించి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొంది ముయ్యన్న, సంతపూర్ సురేష్, ప్రసాద్, శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**గిరిజన సంప్రదాయాల నడుమ వనదేవతల దర్శనానికి ప్రణాళికబద్ధంగా అన్ని ఏర్పాట్లు చేయాలి.**

**జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

**భద్రాద్రి న్యూస్ ములుగు**



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 16వ తేదీన మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ సందర్శన, గిరిజన సంస్కృతి సాంప్రదాయాల నడుమ ముఖ్యమంత్రి వనదేవతల దర్శనానికి ప్రణాళిక బద్ధంగా అన్ని పనులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల ప్రాంగణంలో చేపడుతున్న ఏర్పాట్లను, హెలిప్యాడ్, కమాండ్ కంట్రోల్ రూమ్ లను జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టొప్పో లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.





ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా తొలుత మేడారం చేరుకుని శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోనున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాక సందర్భంగా హెలిప్యాడ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లు, భద్రత, వాహనాల రాకపోకలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

సమ్మక్క--సారలమ్మ వనదేవతల ఆలయ ప్రాంగణంలో కలియ తిరుగుతూ కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై గుత్తేదారుతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ, అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, పనులు పూర్తయిన వెంటనే మిగిలిపోయిన గ్రానైట్ రాళ్ళు, నిర్మాణ వ్యర్థాలను తొలగించి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సంబంధిత గుత్తేదారునకు ఆదేశించారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాల నడుమ ముఖ్యమంత్రి వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించే సందర్భంగా ఆశీర్వచనాలు, శేషవస్త్రాల సమర్పణ, మొక్కులు చెల్లించడం తదితర కార్యక్రమాల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పక్కాగా సిద్ధం చేసుకోవాలని ఆలయ ఈవోను కలెక్టర్ ఆదేశించారు. వనదేవతల ప్రాంగణం చుట్టుపక్కల గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్ చేపట్టి మొక్కలు నాటాలని, ఆలయ ప్రాంగణంలో గ్రానైట్ రాళ్లతో ఏర్పాటు చేసిన భారీ పీటీ బీమ్స్‌ను పూలతో ఆకర్షణీయంగా సుందరీకరించాలని సంబంధిత అధికారులను సూచించారు. ఆలయ ప్రాంగణం ఆహ్లాదకరంగా, ఆకర్షణీయంగా కనిపించేలా సుందరీకరణ పనులను పూర్తి పూర్తి చేయాలన్నారు. వనదేవతల దర్శనం, ప్రత్యేక పూజల అనంతరం ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ రూమ్ పరిశీలించనున్నందున అవసరమైన ఏర్పాట్లతో సిద్ధం చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.అన్ని చోట్ల పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, వాహనాల నియంత్రణ, ప్రోటోకాల్, రాకపోకలు, ఆలయ పరిసరాల్లో భద్రత తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జి, ఆర్డీవో కృష్ణవేణి, డీఎస్పీ రవీందర్, ఆలయ ఈవో వీరస్వామి, ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్ సింగ్, గుత్తేదారులు ఆదినారాయణ, తాడ్వాయి తహసీల్దార్ సురేష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఆర్.సి అమలు చేయకపోతే 'చలో అసెంబ్లీ'.. ప్రభుత్వానికి ఉపాధ్యాయ సంఘాల హెచ్చరిక

**చర్ల తహసీల్దార్‌కు యు.ఎస్.పి.సి మెమొరాండం.. పెండింగ్ బిల్లులు, పిఆర్ సీ, ఓ పి ఎస్,ఈ హెచ్ ఎస్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్**







**చర్ల, ఆగస్టు 12: భద్రాద్రి న్యూస్**

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యు.ఎస్.పి.సి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల తహసీల్దార్‌కు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా (టీఎస్ యు టీఎఫ్) జిల్లా అధ్యక్షుడు బి. మురళీమోహన్, ( ఏటీఎం )నాయకుడు పి. నాగేశ్వరరావు, (టీఎస్ యు టీఎఫ్) నాయకుడు వి. బాలకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఈ నెల 7న పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టామని, ఆగస్టు 12, 13 తేదీల్లో తహసీల్దార్లకు మెమొరాండాలు అందజేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29న రాష్ట్ర కేంద్రంలో భారీ ధర్నా నిర్వహిస్తామని, అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే 'చలో అసెంబ్లీ' కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఉద్యమానికి ఉపాధ్యాయులు, ఉద్యోగులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యోగుల పరిస్థితి మరింత దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 22 నెలల ( పి ఆర్ సి ) బకాయిలను పెండింగ్‌లో ఉంచగా, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 37 నెలలు గడిచినా పిఆర్ సీ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. వెంటనే పిఆర్ సీ నివేదికను విడుదల చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని, ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు సంబంధించిన ఈ హెచ్ ఎస్ అమలులో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగుల పోరాటం అంటే ప్రజల సంక్షేమం, ఉపాధ్యాయుల పోరాటం అంటే విద్యార్థుల చదువులు గుర్తుకు వస్తాయని చెబుతోందని, కానీ ఉపాధ్యాయుల సమస్యలే విద్యారంగం, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినవని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం 27 వేల పాఠశాలలను 4 వేలకే పరిమితం చేస్తామని ప్రకటించడం గిరిజన ప్రాంతాల విద్యపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అనేక పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ పరిరక్షణలో ప్రజలు, యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులు దాదాపు 20 సంవత్సరాలుగా కనీస వేతనాలు లేకుండా పనిచేస్తున్నారని, వారికి తగిన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి. నాగేశ్వరరావు, వి. బాలకృష్ణ, వసంత, పి. రాధ, టి. జలంధర్, సావిత్రి, యడమరాజు, హిమగిరి, ఎస్. బాలకృష్ణ, బి. సర్వేశ్వరరావు, ప్రదీప్, చిట్టిబాబు, రామారావు, పంతులు, జయప్రకాశ్, రవి, స్వర్ణలత, ప్రవల్లిక, అమ్మాజీ, సమ్మక్క, సావిత్రి, సుజాత, వరలక్ష్మి, కృష్ణయ్య, వీర్రాజు, తాటి నరసింహారావు, జయలక్ష్మి, లక్ష్మీదేవి, పద్మావతి, హరిబాబు, రవికిషోర్, ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు. అలాగే టాప్రా నాయకులు పి. నరసింహారావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు కూడా హాజరయ్యారు.